# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 273 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | నవంబర్ | 12-11-2024 | వెల : .రూ. 5.00




## తిరుమలలో నేడు కైశిక ద్వాదశి

### తిరుమాడ వీధుల్లో ఉగ్రశ్రీనివాసుడు ఊరేగింపు

**తిరుమల,**
అనంతశయనుడు శ్రీ మహావిష్ణువును కైశిక ద్వాదశి పర్వదినాన మేలుకొల్పుతారు. ఆషాఢ శుద్ధ ఏకాదశిన తిరువేంకటనాథుడు నిద్రకు ఉపక్రమిస్తాడు. కార్తీక మాసం శుక్ల పక్షమి ద్వాదశిని కైశిక లేక ద్వాదశిగా వ్యవహరిస్తారు. ఈ రోజున స్వామి వారిని మేలుకొల్పుతారు. తిరుమలలోని పంచబేరాల్లో ఒకరైన స్నపన బేరం ఉగ్రశ్రీనివాసుడు ఈ ఒక్కరోజే తిరుమాడవీధుల్లో భూదేవి, శ్రీదేవి సమేతంగా విహరిస్తారు. ఇందుకోసం తిరుమలలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ కార్యక్రమం జరుగనుంది. సూర్యోదయాని కన్నా ముందే ఈ కార్యక్రమం జరుగుతుంది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసుడి ఊరేగింపు సమయంలో సూర్యకిరణాలు విగ్రహం మీద పడగానే పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. అందుకనే ఉగ్ర శ్రీనివాసుడిని

-మిగతా 2 లో



## కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

- పంటలు బాగా పండిన అమ్ముకోలేని స్థితి
- అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా : హరీశ్‌రావు

**హైదరాబాద్,**
రాష్ట్రంలో పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేని స్థితి నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన పత్తి

-మిగతా 2 లో

## 2,94,427.25 కోట్లతో ఎపి బడ్జెట్


- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు
- గత ప్రభుత్వ విధానాలతో కుదేలయిన ఆర్థికరంగం
- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్






**నవంబర్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) అమరావతి,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల

-మిగతా 2 లో




## ప్రధాని మోడీతో కలసి పనిచేయడం అదృష్టం

- ఏ విషయమైనా పూర్తి సమాచారంతో ఉంటారు
- మోడీ గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**నవంబర్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ముంబయి,**
ప్రధాని మోడీతో కలసి పనిచేయడం అదృష్టమని ప్రధాని నరేంద్రమోదీ గురించి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన తమ 'డిమాండింగ్ బాస్' అని అన్నారు.

-మిగతా 2 లో



## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు

**న్యూఢిల్లీ,**
భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత

-మిగతా 2 లో



## కాంగ్రెస్ అంటేనే నైకిసాన్!

- పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన సీఎం రేవంత్
- ఏడాది పాలనలో రిటర్న్ గిఫ్ట్ ఇదేనా
- వానాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టారు
- అడ్డగోలు నిర్ణయాలతో రైతులను ఆగం చేశారు
- ఇంతకంటే దిక్కుమాలిన పాలన ఉంటుందా
- సీఎం రేవంత్ పాలనలో గోస తప్ప భరోసా లేదు
- ట్విట్టర్ లో ఏకిపారేసిన బిఆర్ఎస్ నేత కేటీఆర్

**నవంబర్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,**
ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తలపానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాలతో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం

-మిగతా 2 లో




## తెలంగాణ ఏమి కోల్పోలేదు

- పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- బాధ్యతలు చేపట్టిన చోటు లేని నియామక పత్రాలు
- నిరుద్యోగుల కండ్లలో ఆనందం చూశాం
- చదువుకుంటేనే గుర్తింపు వస్తుందని చెప్పండి
- ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి
- కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు
- ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత

**హైదరాబాద్,**
గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలోపోలేదని, ఓ కుటుంబంలో

-మిగతా 2 లో




## తెలంగాణలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ

- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి
- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్
- పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్

**హైదరాబాద్,**
తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను

-మిగతా 2 లో

# తెలంగాణ ఏమి కోల్పోలేదు

(మొదటి తరువాయి)

నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల పక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

# 2,94,427.25 కోట్లతో ఎపి బడ్జెట్

(మొదటి తరువాయి)

రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాపాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు,వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు, గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు, పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు కేటాయించారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

## ప్రధాని మోడీతో కలసి పనిచేయడం అదృష్టం

(మొదటి తరువాయి)

ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధానితో జరిగే సమావేశాలు ఏవిధంగా ఉంటాయో వివరించారు. 'నిత్యం ప్రధాని మోదీతో మంత్రులకు సమావేశాలు జరుగుతుంటాయి. ఆయనతో సమావేశం అంటే చర్చించే విషయంపై కచ్చితమైన డేటాతో రావాల్సిందే. ఎందుకంటే, ఆ విషయంపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. ప్రతి అంశంపై క్షుణంగా చర్చిస్తారు. ఆయన నిజాయతీ గల వ్యక్తి. ప్రధాని మా డిమాండింగ్ బాస్. నిజంగా ఆయనతో కలిసి పనిచేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. 'ఉక్రెయిన్- రష్యా యుద్ధం వేళ భారతీయ విద్యార్థులను రక్షించేందుకు ఎంతో కృషి చేశారు. అక్కడ ఉన్నవారికి ఎలాంటి హాని కలగకుండా స్వదేశానికి తీసుకురావాలంటూ మమ్మల్ని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది దేశాధినేతలతో భారత్ సత్సంబంధాలు ఏర్పరుచుకుంది. ట్రంప్ సహా ఒబామా, జోబైడెన్‌ల హయాంలో అమెరికాతో స్నేహబంధం కొనసాగుతోంది. ఎంతమంది నేతలు మారినా ఆ దేశంతో బంధం స్థిరంగా ఉంది. అందుకు ప్రధాని మోదీనే కారణం' అని జైశంకర్ అన్నారు. మరోవైపు.. ముంబయిలో నిర్వహించిన ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న విదేశాంగ మంత్రి ప్రసంగించారు. భారత్- రష్యా పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ప్రతిపాదిత ఇండియా-యురేషియన్ ఎకనామిక్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్, పేమెంట్, రవాణా సవాళ్లు, బీమా, మార్కెట్ ప్రవేశాలు తదితర సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 66 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం.. 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల లక్ష్యానికి చేరుకోవాలన్నారు.

## తిరుమలలో నేడు కైశిక ద్వాదశి

(మొదటి తరువాయి)



సూర్యోదయం కన్నా ముందుగానే ఊరేగిస్తారు. ఈ ఒక్క రోజే ఉగ్ర శ్రీనివాసుడు ఆలయం నుంచి బయటకు వస్తారు. సంగీతంలో కైశిక అను ఒక రాగముంది. భక్తుడు ఆ పరంధాముని ఈ రాగంతో కీర్తించారు కనుకే కైశిక ద్వాదశి అని పిలుస్తారు. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నాడు. మార్గమధ్యంలో బ్రహ్మరాక్షసుడు అడ్డగించాడు. తినేందుకు రాబోగా తాను స్వామివారి సన్నిధిలో గానం చేయడానికి వెళుతున్నానని చెప్పి తిరిగి వస్తానని చెప్పడంతో రాక్షసుడు అంగీకరించాడు. కోనేటిరాయుడి సన్నిధిలో కైశిక రాగంతో సంకీర్తనలను నివేదిస్తాడు. అనంతరం బ్రహ్మరాక్షసుని దగ్గరకు వస్తాడు. రాక్షసుడు ఆశ్చర్యపోయి తన పాపాలకు చింతిస్తాడు. శ్రీరంగనాథుడు రాక్షసుడికి శాప విమోచనం, భక్తుడికి మోక్షం ప్రసాదించారు.స్వామి సన్నిధిలో పరాశరభట్టు కైశిక పురాణాన్ని ఆలపించడం ప్రారంభించారు. ఇప్పటికీ ఆ సంప్రదాయం కొనసాగుతోంది. వరాహ పురాణంలో ఈ కైశిక పురాణాన్ని గురించి వివరించారు. ఌ÷శిక ద్వాదశి గురించి శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో ప్రస్తావించారు. బ్రహ్మరాక్షసుడు, సత్యమూర్తి గురించి సవివరంగా పేర్కొన్నారు.

# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

(మొదటి తరువాయి)

న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

# కాంగ్రెస్ అంటేనే నైకిసాన్!

(మొదటి తరువాయి)

రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.


# కొనుగోళ్లలో కాంగ్రెస్ తీరు రైతులకు శాపం

(మొదటి తరువాయి)

రైతులకు, కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా అని ప్రశ్నించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలన్నారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని అడిగారు. తేమ శాతం సడలింపు, కొత్త నిబంధనల విషయమై ఢిల్లీకి వెళ్లి సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేసే తీరిక లేదా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి తేమ శాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై, ఒత్తిడి తేవాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అంటూ హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# తెలంగాణలో 13మంది ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)




నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్ నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.

# గుండ్లపోచంపల్లి నైబర్‌హుడ్ కాలనీలో క్రీడోత్సవాలు ప్రారంభం





గుండ్లపోచంపల్లి, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

గుండ్లపోచంపల్లిలోని నైబర్‌హుడ్ కాలనీలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్, 10వ క్రీడా వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, ఈవెంట్ కోఆర్డినేటర్లు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నైబర్హుడ్ నివాసులు, పిల్లలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు సీనియర్ సిటిజన్‌లు ప్రారంభ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కాలనీ 37 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండి, 285 విశాల విల్లాలతో కలిగి ఉంది.

ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, ఐటీ నిపుణులు మరియు రాజకీయ నాయకులు వంటి వివిధ విభాగాలకు చెందిన నివాసితులు ఈ కమ్యూనిటీలో నివసిస్తున్నారు. ఈ సంవత్సరం రైమ్ మరియు రిథమ్ యొక్క 10వ వార్షికోత్సవం జరుపుకుంటున్నందున, మాతో చేతులు కలిపిన 40 మందికి పైగా స్పాన్సర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం కాలనీ బలం మరియు ఐక్యతను నొక్కి చెబుతుంది. నివాసితుల సంఘం క్రీడల పట్ల ఉత్సాహంతో వృద్ధి చెందుతూ, వార్షిక క్రీడా పోటీలను సగర్వంగా నిర్వహిస్తుంది. 45 రోజుల ఈ వేడుక అథ్లెటిక్ పరాక్రమాన్ని మాత్రమే కాకుండా ఐక్యత యొక్క స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుంది. ప్రారంభోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈటెల రాజేంద్ర, విక్రమ్ రెడ్డి, మోహన్ రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, ముఖ్య కోఆర్డినేటర్ మహేష్ రాజు, సందీప్, దీప్తి, అభిషేక్, జేపీ, సురేష్, సంతోష్, పాపారావు, హేమశంకర్, రవికాంత్, సురేందర్, నరేందర్, కె నాగరాజు, జేపీ, డాక్టర్ భాస్కర్, జయ ప్రకాష్, ఓ వెంకట్‌లకు ఆర్గనైజింగ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## దళారులకు నమ్మి మోసపోవద్దు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నవంబర్ 11,(నీలగిరి ఎక్స్ ప్రెస్):

వరి ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదర్ గూడ మండల కేంద్రంలో కొందుర్గ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్ల పల్లి శంకర్ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మేలుకోరి ప్రభుత్వం కొనుగోలు కొందరు ఏర్పాటు చేసిందన్నారు ఈ కేంద్రాలలో దాన్యం విక్రయిస్తే మద్దతు ధర తోపాటు మన వస్తుందని సకాలంలో బ్యాంకు ఖాతాలో డబ్బులు కూడా పడతాయని రైతులు కూడా సకాలంలో ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అటువంటి వ్యాపారులపై అవసరమైతే ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు సీఎం దృష్టికి రావటంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని చెప్పారు.

## ఘనంగా అక్బరుద్దీన్ షా దర్గాలో ఉర్సు ఉత్సవాలు

-సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్ అజరుద్దీన్ హాఫెజ్ ఆధ్వర్యంలో

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నవంబర్ 11, (నీలగిరి ఎక్స్ ప్రెస్):

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఫరూక్ నగర్ లోని నాగులపల్లి రోడ్డు లో ఉన్న అక్బరుద్దీన్ షా దర్గా లో ఆదివారం రోజు ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఫరూక్ నగర్ జామే మస్జిద్ ఇమామ్ సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్ అజరుద్దీన్ హాఫెజ్ ల ఆధ్వర్యంలో ఆదివారం రోజు సాయంత్రం సయ్యద్ అక్బరుద్దీన్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు బాబర్ అలీ ఖాన్,జమ్రుద్ ఖాన్,మొహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, అలీం సఖిబ్,అజర్, మజర్, గంగా,అసిఫ్ హుస్సేన్, ఇలియాజ్,నాయకులు, ముస్లిం మత పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## రంగాపూర్‌లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



వంగూర్, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వంగూర్ మండలం రంగాపూర్ గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే మరియు కులగల సర్వే కొనసాగుతోంది. రంగాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా, రంగాపూర్ గ్రామ ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు సాయిలు, టెక్నికల్ అసిస్టెంట్ శీను, టెక్నికల్ అసిస్టెంట్ వాసుదేవ్ పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలంలో కుటుంబ సర్వే, హరితహారం లో కార్యాచరణ వేగవంతం



ఊరుకొండ, నవంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఊరుకొండ మండల పరిధిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో కుటుంబసమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో భాగంగా బొమ్మరాశి, పెల్లి రామ్ రెడ్డి పల్లిలో ఎ న్యూమి లెటర్స్ ఆధారంగా కుటుంబాల వివరాలు సేకరించి, క్షుణ్ణంగా కోడులు నమోదు చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రతీ అంశాన్ని పరిశీలించి, వివరాల నిర్ధారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. సర్వే వేగవంతం చేయడానికి ఆరుగురు సూపర్వైజర్లను బ్లాకుల వారీగా పంపిణీ చేసి, సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో కావలసిన ఇసుక, జల్లెడ నిర్వహణ, బ్యాగుల నింపడం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వారం రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. "ప్రతీ గ్రామంలో మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని, హరితహారం లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టాలని" ఎంపీడీవో తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ అధికారుల నిరసన




నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ అధికారులు

కడ్తాల్, నవంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):

వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై సోమవారం లాగచర్ల గ్రామస్తుల దాడిని ఖండిస్తూ రెవెన్యూ అధికారులు నిరసన వ్యక్తం చేశారు. కడ్తాల్ మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ భూముల విషయమై గ్రామస్తులతో, రైతులతో మాట్లాడానికి వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులపై దాడులు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు.

## కల్వకుర్తి యువజన కాంగ్రెస్ నాయకులపై కేసులు కొట్టివేత



కల్వకుర్తి, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కల్వకుర్తి పట్టణ పరిధిలో 2021లో ఉద్యోగాల కోసం యువజన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ క్యాంపు కార్యాలయంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 28 మంది యువజన కాంగ్రెస్ నాయకులపై అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్ గత మూడు ఏళ్లుగా ఈ కేసును బాధించారు. ఈరోజు కాంగ్రెస్ నాయకులపై కేసులు కొట్టివేయడం జరిగింది. ఈ సందర్భంగా తమకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, ఈ కేసు వాదించిన ప్రముఖ అడ్వకేట్ మల్లెపల్లి జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు



కుత్బుల్లాపూర్, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద బిజెపి కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, వికారాబాద్ జిల్లా మరియు ఇతర రెవిన్యూ అధికారులపై దాడి అరాచకమైన చర్య

-దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) డిమాండ్



హైదరాబాద్ 11, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్ తీవ్రంగా ఖండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దాడి జరిగిందన్నారు. అధికారులపై దాడికి ఉసిగొల్పిన, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామసభలో ప్రజాభిప్రాయానికి సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలక్టర్, కడా ప్రత్యేక అధికారి, కొండగల్ తహాశీల్దార్, ఇతర రెవిన్యూ అధికారులు, సిబ్బంది వచ్చారన్నారు. ఈ సమయంలోనే కొందరు అధికారులపై దాడులు చేశారన్నారు. వాహనాలను సైతం ధ్వంసం చేశారన్నారు. ఇది అమానుషమైన చర్య. దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇలాంటి దాడులతో ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఇదే విషయాన్ని రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్లి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరనున్నట్లుగా తెలిపారు.

# ఆమనగల్లులో యాసంగి ధాన్యం సేకరణపై సమీక్ష





ఆమనగల్, నవంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ విధానాలపై జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. ఆది లక్ష్మి సమావేశాన్ని నిర్వహించి, సేకరణ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సేకరణకు వచ్చిన ధాన్యం తేమ శాతం 17% లోపు ఉండాలని, రాష్ట్రీయ రహదారుల దగ్గరలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కనీస మద్దతు ధర ప్రకారం సేకరణ జరగాలని, కేంద్రాల్లో సక్రమ విధానాలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ సీఈవో దేవేందర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం.నికిత తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దాడిని తీవ్రంగా ఖండించిన జాయింట్ యాక్షన్ కమిటీ

-దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-డిజీపీకి ఫిర్యాదు చేస్తాం
-తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి

హైదరాబాద్ 11, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. అధికారులపై దాడికి ఉసిగొల్పిన, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే విషయాన్ని రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్లి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరనున్నట్లుగా తెలిపారు. వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామసభలో ప్రజాభిప్రాయానికి సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలక్టర్, కడా ప్రత్యేక అధికారి, కొండగల్ తహాశీల్దార్, ఇతర రెవిన్యూ అధికారులు, సిబ్బంది వచ్చారన్నారు. ఈ సమయంలోనే కొందరు అధికారులపై దాడులు చేశారన్నారు. వాహనాలను సైతం ధ్వంసం చేశారన్నారు. ఇది హేయమైన చర్య. దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇలాంటి దాడూలతో ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు

# జర్నలిస్టులపై దాడి కేసులో ఆసుపత్రి యాజమాన్యం పై కూడా కేసు నమోదు చేయాలి: సిపిఐ

కుత్బుల్లాపూర్, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం నాడు మీడియా జర్నలిస్టులపై ఆసుపత్రి సిబ్బంది మరియు బౌన్సర్లు దాడి చేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండించింది. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, “అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని, అరెస్టు చేసి జైలుకు పంపాలని” డిమాండ్ చేశారు. ఆసుపత్రులు, కళాశాలలు, పాఠశాలలు రక్షణ పేరిట రోగులు, తల్లితండ్రులు భయపడేలా బౌన్సర్లను పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఏదైనా జరిగితే స్థానిక పోలీసులకు చెప్పాల్సింది పోయి, వారే



చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు. ఇలాంటి వారిని, వారి యాజమాన్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని, వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మహిళ మరణించిందని ఒప్పుకున్నప్పుడు కూడా ఆ యాజమాన్యం, ఆసుపత్రిపై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫిసర్ నిర్లక్ష్యం దారుణమని, వెంటనే ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో ఈగ మల్లేశం

వర్ధన్నపేట,నవంబర్11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవిని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు సిలువేరు కుమారస్వామి మనవడి పుట్టినరోజు వేడుకకు ఈగ మల్లేశం హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,భాషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల సంపత్ రావు,వెంకటేశ్వర రావు,పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల కు దాతల సహకారం



షాద్ నగర్ నవంబర్ 11, (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారథ్యంలో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి దాతలు సహకారం అందజేశారు. ఇంతకముందు ప్రకటించిన దాతలు ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో చెక్కులు అందజేశారు. ఇందులో కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం 1,16,000,దండు శరత్ బాబు, వాసు సోదరులు 5 లక్షలు,తెలంగాణ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ 2,22,222, బీజేపీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి 1,11,111 రూపాయలు మొత్తం 10 లక్షల 14 వేల 333 లక్షల చెక్కులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. ఈ సందర్బంగా దాతలకు ఎమ్మెల్యే శాలువా లతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కోనాపూర్‌లో ఇంటింటి సర్వే పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి



కోనాపూర్, నవంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మండల ప్రత్యేకాధికారి శ్రీమతి డి. ఆది లక్ష్మి ఆధ్వర్యంలో కోనాపూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతోంది. బుధవారం ఈ సర్వేను పర్యవేక్షించిన ఆది లక్ష్మి, సర్వే ఏనుమరేటర్లకు మార్గదర్శకాలు అందించారు. ఫారంలో ప్రతి అంశం నిష్కళంకంగా నింపాలని, సర్వే నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ గౌడ్, సర్వే సూపర్వైజర్ చిన్నకేశవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్ పేలుడు ఘటన బాధితులను ఆదుకోవాలి



హైదరాబాద్, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5 దగ్గర దుర్గా భవాని నగర్ బస్తీలో తెలంగాణ కిచెన్లో జరిగిన పేలుడు ప్రమాదంలో గాయపడిన వారికి సాయం అందించేందుకు షేక్‌పేట్ తహసీల్దార్ అనితా రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మమిడి నర్సింహా రావు నేతృత్వంలో బస్తీ ప్రజలు కలిశారు. ఈ సందర్భంలో, ఇంద్రమ్మ ఇళ్ళు పథకం కింద పేలుడు ఘటనలో ధ్వంసమైన ఇల్లు మరియు గుడిసెలు పునర్నిర్మాణానికి అర్హత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బస్తీ అధ్యక్షుడు శ్రీను నాయక్, మను నాయక్, జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ ను కలిసిన టీజేఈజేఏసీ బృందం



వికారాబాద్ 11, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్‌పై జరిగిన దాడి ఘటన అనంతరం టీజేఈజేఏసీ (తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ) బృందం కలెక్టర్‌ను కలిసి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశంలో ఘటనకు సంబంధించిన వివరాలు పరిశీలించిన కమిటీ సభ్యులు, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# ప్రజావాణి దరఖాస్తుదారులతో అధికారుల దురుసుతనం

-ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం కానీ సమస్యలు ...



**కుత్బుల్లాపూర్ నవంబర్ 11(నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రాంతం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం లో వినతిపత్రం ఇచ్చి ఒకటి రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వికలాంగుల వృద్ధాప్య వితంతు పెన్షన్ల గురించి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారు తో మాట్లాడితే దురుసుగా గత రెండు సంవత్సరాల నుండి ఏ పెన్షన్ మంజూరు కాలేదని పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లాలని గతంలో రోడ్ల కబ్జాల మీద ఇచ్చినటువంటి దరఖాస్తుల గురించి మాట్లాడితే ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు తీసుకొని వచ్చి మాట్లాడండి అని సమాధానం చెబుతూ ఇక ఇక్కడి నుండి వెళ్లాలని సిబ్బందితో వీళ్ళని బయటికి పంపించండి అని చెప్పడం జరిగిందని గతంలో పనిచేసిన అధికారులు ఏదైనా సమస్య మీద వెళితే కచ్చితంగా సమాధానం చెప్పి సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేసే వాళ్ళని ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు గట్టిగా మాట్లాడితే పోలీసు వాళ్ళను పిలుస్తాం కేసులు పెడతామని చెప్పేసి బెదిరిస్తున్నారని సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు సమస్యల మీద వెళితే సమాధానం చెప్పేది కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని షాపూర్ నగర్ ప్రాంతంలో ఇంటి టాక్సీల విషయంలో అవకతవకులు జరుగుతున్నాయని 60 గజాలు స్థలం ఒకే స్లాబ్ ఉన్న వాళ్లకు వేళల్లో టాక్స్ నోటీసులు వస్తున్నాయని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం టాక్సీలు చెల్లిస్తున్న ఏరియర్స్ పేరుతోటి నోటీసులు పంపిస్తు కట్టాలని అంటున్నారని, దీని మీద విచారణ చేసి న్యాయం చేయాలని అన్నారు ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, కృష్ణ, యాదవ రెడ్డి, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

## హాస్పిటల్ నిర్మాణమునకు అనుమతించవద్దు

నందిల్స్ కాలనీవాసులు కలెక్టర్కు వినతి



**వనపర్తి నవంబర్ 11 (నీలగిరి ఎక్స ప్రెస్):** వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ కాలనీ,ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ వెనకాల నివాస గృహాల మధ్యలో ఆసుపత్రి నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ కాలనీవాసులు వనపర్తి కలెక్టర్ కి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. నందిహేల్స్ కాలనీ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల వెనకాల డీటీసీపీ అప్రూవ్డ్ ప్లాట్ నెంబర్ 117 లో నివాస గృహాల మధ్య ఒక ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణం చేయబోతున్నారని తెలిసిందని ఇండ్ల మధ్య నివాస ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేయవద్దని, యజమానితో కాలనీ వాసులు మౌఖికంగా మాట్లాడారు. కాని వారు కాలనీవాసుల అభ్యంతరాన్ని తిరస్కరించారని, కాలనీ వాసుల మాటలను పట్టించుకోకుండా ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం ఖచ్చితంగా చేస్తామని చెబుతున్నందుకు , కాలనీలో ఆసుపత్రి నిర్మించుట వలన చుట్టుపక్కల ఆవాస ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్య మానసిక సమస్యలతో పాటు పార్కింగ్ సమస్యలు మరి ఇతరత్రా అనేక సమస్యలు వస్తాయని,కావున ఇట్టి నిర్మాణమును మా కాలనీ వాసులు అందరం వ్యతిరేకిస్తున్నామని దయచేసి ఆసుపత్రి భవన నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరినారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో ఉంద్యాల సుధాకర్ రెడ్డి, కొండ గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి చంద్రశేఖర్ రాఘవేందర్, మణెమ్మ, రవి, దామోదర్ రెడ్డి,శివారెడ్డి,తిరుపతిరెడ్డి ఉమాదేవి,అరుణ,రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## తాండ్రలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**కల్వకుర్తి, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి మండల పరిధిలో తాండ్ర గ్రామంలో యాదవ కులస్తులు జరుపుకునే సదర్ పండుగ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. దీపావళి పండుగ తర్వాత ఘనంగా జరుపుకునే ఈ పండుగలో బలిష్టమైన దున్నలను సదర్‌లో ప్రదర్శించడం యాదవ కులస్తులకు ఎంతో ఇష్టం. తాండ్ర గ్రామంలో శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాలు కూడా చేశారు. ప్రతి ఏటా జరుపుకునే ఈ పండుగ బంధుమిత్రులతో పాటు ఎంతో ముఖ్యమైనది. ఈ కార్యక్రమంలో ఈడేమోని శేఖర్, మల్లేష్, సాయి, శ్రీకాంత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూమిని కాపాడాలి...

-తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సంత సమితి సభ్యులు




**పెబ్బేరు నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు లో సంత స్థలంపై హైకోర్టు పట్టాదారులైన పూజారులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సంతస్థలం కాపాడుకోవడం కోసం వేణుగోపాలస్వామి భూమి పరిరక్షణ సంత సమితి సభ్యులు కార్యచరణను ప్రకటించారు. అందులో భాగంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుందామని ఆలయ భూమిని కాపాడాలంటూ..వేణుగోపాలస్వామి ఆలయ భూమిని పరిరక్షణకై వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి సంత పరిరక్షణ సమితి అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి ఆధ్వర్యంలో తహసిల్దార్ లక్ష్మీకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంత పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఐక్యతతో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుంటామని అలాగే ఉన్నతాధికారులకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సంత పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు


## అనుభవ పాఠాలు నేర్చుకొని పాలకులు

-పేదల ప్రాణాలు లెక్కచేయని ప్రభుత్వాలు
-గంగవరం రామకృష్ణారెడ్డి

**నీలగిరిఎక్స్‌ప్రెస్ న్యూస్ వనపర్తి జిల్లా :** పాలమూరు జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన అమ్మాపురం కొండల్లో ని కురుమూర్తి రాయుడు ఉత్సవాల్లో ప్రారంభ దశలోనే ఆదివారం తెల్లవారుజామున కోనేరులో పడి ఒక వ్యక్తి మృతి చెందడం విషాదకరమని, ముమ్మాటికి నిర్వాహకుల, పాలకుల నిర్లక్ష్యమని వనపర్తి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు ఇలా గతంలో ఎన్నో వేరువేరు సందర్భాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ పాలకులనిర్లక్ష్య ధోరణికి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పాలకులు ఏర్పాట్లు సక్రమంగా చేయకపోవడం నిబంధనలు పాటించకపోవడం దారుణమని ఆయన అన్నారు ప్రాథమిక ఏర్పాట్లకు నోచుకోని ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఈ ఘటన ఒక నిదర్శనమనిఆయన అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, అమాయకులైన పేద ప్రజలను కాపాడే బాధ్యత, ప్రభుత్వాలపైన ప్రజాప్రతినిధుల పైన అధికారుల పైనఉందని, తక్షణమేమౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈనెల 25 లోపు బూత్ మరియు మండల కమిటీలు పూర్తి చేయాలి

-బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి



**వనపర్తి నవంబర్ 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈరోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ వనపర్తి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ 20 -24 జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమ ముఖ్య అతిథి,జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో సంస్థాగత మరియు స్థానిక ఎన్నికలపై వర్క్ షాపును ఈనెల 15 లోపు పూర్తి చేసుకోవాలని పార్టీ నియమావళి ప్రకారం 200 సభ్యత్వంతో అర్హత సాధించిన ప్రతి పోలింగ్ బూత్ లో ఇరవై ఒక్క మందితో పోలింగ్ బూత్ కమిటీ నియమించాలని కమిటీలో మహిళలు ఎస్సీ ఎస్టీ వర్గాలు తప్పనిసరి ఉండాలని పోలింగ్ బూత్ లో ఇద్దరు క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలని 25 తేదీ లోపు మండల కమిటీ ఎన్నిక జరగాలని మండలంలోని 75 శాతం పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేసుకుంటేనే మండల కమిటీ ఎన్నికకు అర్హత వస్తుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో వనపర్తి అసెంబ్లీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి మరియు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గారి నియోజకవర్గం తర్వాత స్థానంలో ఉందని,పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటేసిన 63000 మంది ఓటర్లలో ప్రతి రెండవ ఓటర్ను పార్టీ సభ్యుడిగా నమోదు చేయించడం జరిగిందని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికలలో కాషాయ జండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ ఇన్చార్జి వేముల నరేందర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా సభ్యత్వ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వ ఇన్చార్జి మున్నూరు రవీందర్ బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ఉపాధ్యక్షులు ఏ సుమిత్రమ్మ ఏ సీతారాములు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కార్యదర్శులు ఎం చెన్నయ్య కే శివారెడ్డి బి రాము అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మణి వర్ధన్ సాగర్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు శ్రీమతి అశ్విని రాధా రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ రాజశేఖర్ గౌడ్ మండల అధ్యక్షులు బచ్చు రాము సంద వెంకటేష్ కంచి ఆంజనేయులు నారాయణ అజయ్ గౌడ్ కావలి తిరుపతయ్య విష్ణువర్ధన్ యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు పట్టణ ప్రధాన కార్యదర్శిలు సూగూరు రాము మామిళ్ళపల్లి రాయన్న తదితరులు పాల్గొన్నారు.

## వంగూరు పోలీసుల తనిఖీలు



**వంగూరు, నవంబర్ 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వంగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విధి నిర్వహణలో భాగంగా, శ్రీశైలం ఎక్స్ రోడ్ లో ఎస్సై మహేందర్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుళ్లు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా, శ్రీశైలం వెళ్లే భక్తులు మరియు హైదరాబాద్ వెళ్లే ప్రజలు తమ భద్రతపై నమ్మకం కలిగిస్తూ, వంగూరు మండల పోలీసులు ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తున్నారు. ఎస్సై మహేందర్ ధైర్యసాహసాలు, విధిపై ప్రతిభ, జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందాయి. శ్రీశైలం ఎక్స్ రోడ్ లో దొంగలను పట్టుకున్న ఉదంతం, వారి అప్రమత్తతను ప్రతిబింబిస్తుంది. పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని, అనుమానాస్పదంగా తిరిగిన వ్యక్తులపై 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై మహేందర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

-కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం - టీఎన్జీవోస్



**(నీలగిరి ఎక్స్ ప్రెస్) /హన్మకొండ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య అని కలెక్టర్ మీద జరిగిన దాడిని టీఎన్జీవోస్ ఖండించింది.విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై,కొంతమంది రైతుల మీద,కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని,దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుంది,అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యగా దానిని తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలంగాణ ఎన్జీవో ల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పత్రిక ముఖంగా దాడి పట్ల నిరసన తెలుపుతూ ప్రకటనను విడుదల జేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవో ల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్,కార్యదర్శి గాజ వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,అసోసియేట్ అధ్యక్షులు హేమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మారుతి సెడాన్ న్యూ డిజైర్ లాంచింగ్.. రూ.6.79 లక్షల నుంచి ప్రారంభం..!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ఫోర్త్ జనరేషన్ సెడాన్ - డిజైర్- సోమవారం ఆవిష్కరించింది. కంపాక్ట్ సెడాన్ క్యాటగిరీలో హాట్ కేక్ లా అమ్ముడు పోతోందీ డిజైర్. ఈ నేపథ్యంలో డిజైర్ ఫీచర్లు మరింత డెవలప్ చేసి మార్కెట్లోకి తీసుకొచ్చింది మారుతి సుజుకి. భారతీయ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా డిజైన్, సేఫ్టీ, టెక్నాలజీ, పవర్ ట్రైన్, కంఫర్ట్, సేఫ్టీ, స్టైల్‌గా రూపుదిద్దుకున్నదీ డిజైర్. ఈ కారు ధర సుమారు. 6.79 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. రూ.11 వేలు చెల్లించి ప్రీ బుకింగ్ చేసుకోవచ్చునని గత వారమే మారుతి సుజుకి తెలిపింది. గ్లోబల్ ఎన్-క్యాప్ క్రాష్ టెస్ట్‌ల్లో 5-స్టార్ రేటింగ్ అడల్ట్ , చైల్డ్ ఆక్యుపెంట్ సేఫ్టీలో 4-స్టార్ రేటింగ్ కలిగి ఉంటుందీ కారు. మారుతి సుజుకి కార్లలో ఈ రేటింగ్ పొందిన తొలి కారు ఇది. హెూండా అమేజ్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి కార్లకు గట్టి పోటీ ఇస్తుంది. సెడాన్ కార్ల సెగ్మెంట్‌లో 50 శాతం వాటా కలిగి ఉంటుందీ డిజైర్. అర్బన్ డ్రైవింగ్ సూటబుల్ గా ఉంటుందీ మారుతి డిజైర్. గ్లాస్ బ్లాక్ ట్రిమ్, ప్రీమియం టచ్‌తో క్రోమ్ ఫినిష్డ్ బాటం లైన్, డ్యుయల్ టోన్ డాష్ బోర్డు విత్ స్పేసియస్ లే ఔట్, ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతుగా 9- అంగుళాల ఫ్లోటింగ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది. సెమీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ తోపాటు కనెక్టెడ్ కార్ టెక్నాలజీ ఉంటుంది. సింగిల్ పేన్ ఎలక్ట్రిక్ సన్ రూఫ్, రేర్ ఏసీ వెంట్స్, రేర్ సెంటర్ ఆర్మ్ రెస్ట్, 360- డిగ్రీ కెమెరా ఫర్ ఎన్‌హాన్స్ డ్ విజిబిలిటీ అండ్ సేఫ్టీ తదితర ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం మారుతి సుజుకి డిజైర్ కారులో సమగ్ర రక్షణ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఈఎస్పీ), హిల్ హెూల్డ్ అసిస్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్) విత్ ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూసన్ (ఈబీడీ), అన్ని సీట్లకూ త్రీ-పాయింట్ సీట్ బెల్ట్స్, ఐఎస్ఓఎఫ్ఐఎక్స్ చైల్డ్ సీట్ యాంకర్స్ ఉంటాయి. న్యూ డిజైర్ కారు తాజా మారుతి జడ్- సిరీస్ 1.2 లీటర్ల 3- సిలిండర్, నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది.

## జొమాటో యూజర్లకు పండగే..
## అందుబాటులోకి 'ఫుడ్ రెస్క్యూ' ఫీచర్




ఫుడ్ డెలివరీ యాప్స్ మధ్య పోటీ తీవ్ర స్థాయిలో పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కొంగొత్త ఫీచర్లతో యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. సంస్థలు ఇందులో భాగంగానే తాజాగా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అదిరిపోయే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఫుడ్ రెస్క్యూ పేరుతో ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఇంతకీ ఏంటీ ఫీచర్.? దీని ఉపయోగాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..ఈ ఫీచర్ సహాయంతో వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఆర్డర్లను డిస్కౌంట్ ధరకు ఇతరులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. జొమాటో సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ దీపిందర్ గోయల్ ఈ ఫీచర్‌కు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. 'ఎవరైనా యూజర్ ఫుడ్ బుక్ చేసి మధ్యలో క్యాన్సిల్ చేస్తే వెంటనే ఆర్డర్లు సమీప వినియోగదారులకు వస్తాయి. వారు వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. నిమిషాల్లో వాటిని అందుకోవచ్చు.' అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఇదిలా ఉంటే ఈ కొత్త ఫీచర్‌ను ప్రతిపాదించిన వ్యక్తికి గోయల్ ఉద్యోగం కూడా ఇవ్వడం విశేషం. నో-రిఫండ్ విధానం ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల నెలకు 4,00,000 కంటే ఎక్కువ ఆర్డర్లను వినియోగదారులు క్యాన్సిల్ చేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చారు. అనుకోని కారణాల వల్ల ఎవరైనా ఫుడ్‌ను క్యాన్సిల్ చేస్తే వెంటనే ఆ విషయాన్ని ఆర్డర్లు డెలివరీ పార్టనర్‌కు 3 కిలోమీటర్ల పరిధిలో నివసించే కస్టమర్లకు అలర్ట్ రూపంలో వెళ్తుంది. క్లెయిమ్ చేసుకునే ఆప్షన్ కొన్ని నిమిషాలు మాత్రమే అందుబాటులో ఉంటుంది. నచ్చిన వారు వాటిని డిస్కౌంట్ ధరకే సొంతం చేసుకోవచ్చు. అయితే ఈ జాబితాలో ఐస్ క్రీం, షేక్స్, స్మూతీలు వంటివి ఉండవని అంటున్నారు. అయితే రెస్టారెంట్ భాగస్వాములు క్యాన్సిల్ చేసిన ఆర్డర్‌కు పరిహారం పొందొచ్చు. అలాగే ఆర్డర్ క్లెయిమ్ చేస్తే కొత్త కస్టమర్ చెల్లించిన మొత్తంలో కొంత భాగాన్ని పొందుతారు అని గోయల్ తెలిపారు. ఫుడ్ వేస్టేజీని అరికట్టడానికి కూడా ఈ కొత్త ఫీచర్ ఉపయోగపడుతుందని గోయల్ అభిప్రాయపడ్డారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..



దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.450 తగ్గి రూ.79,550లకు దిగి వచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీనతలు దేశీయ బులియన్ మార్కెట్లోనూ కొనసాగుతున్నాయి. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80 వేల మార్క్ వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర సైతం రూ.600 తగ్గి రూ.94,000 వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.94,600 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.450 తగ్గి రూ.79,150 వద్ద నిలిచింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,600 పలికింది.అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ఔన్స్ బంగారం ధర 2685 డాలర్లు పలికింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్లు, యూఎస్ బాండ్ల ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో బంగారానికి గిరాకీ కాసింత తగ్గుముఖం పట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 2700 డాలర్లు దాటింది. కామెక్స్ ఫ్యూచర్ లో ఔన్స్ బంగారం ధర రెండు శాతం తగ్గి రూ. 2,694.30 పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ ధర 31.52 డాలర్లకు చేరుకున్నది

## ఆసీస్ గడ్డపై 22 ఏండ్ల తర్వాత పాక్‌కు వన్డే సిరీస్..

-మూడో వన్డేలోనూ ఆసీస్‌కు పరాజయం




పెర్త్: ఇటీవలి కాలంలో వరుస వైఫల్యాలతో పాటు జట్టులో విభేదాలతో ఇంటా బయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ఆత్మవిశ్వాసాన్ని పెంచే సిరీస్ విజయం దక్కింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో గెలుచుకుని 22 ఏండ్ల తర్వాత ఆసీస్ గడ్డపై వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సొంతం చేసుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా మరోసారి బ్యాటింగ్‌లో విఫలమై 31.5 ఓవర్లలో 140 పరుగులకే కుప్పకూలిందిసీన్ అబాట్ (30) టాప్ స్కోరర్. పాక్ పేసర్లు షహీన్ అఫ్రిది (3/32), నసీమ్ షా (3/54), హారీస్ రౌఫ్ (2/24) క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆసీస్‌ను దెబ్బతీశారు. అనంతరం ఛేదనను పాక్ 26.5 ఓవర్లలోనే పూర్తి చేసింది. ఓపెనర్లు సయీమ్ అయూబ్ (42), అబ్దుల్లా షఫీక్ (37) తొలి వికెట్‌కు 84 పరుగులు జోడించి పాక్ విజయాన్ని ఖరారు చేశారు. 2002 తర్వాత పాక్‌కు ఆసీస్‌లో ఇదే తొలి వన్డే సిరీస్ విజయం కాగా నూతన సారథి మహ్మద్ రిజ్వాన్ మొదటి సిరీస్‌తోనే చారిత్రాత్మక విజయాన్ని తన జట్టుకు అందించాడు. ఇరుజట్ల మధ్య ఈనెల 14 నుంచి బ్రిస్బేన్ వేదికగా టీ20 సిరీస్ మొదలుకానుంది




## రికీ పాంటింగ్‌పై సీరియస్ అయిన గౌతం గంభీర్..



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్‌పై టీమిండియా కోచ్ గౌతం గంభీర్ సీరియస్ అయ్యారు. విరాట్ కోహ్లీ ఫామ్ విషయంలో రికీ చేసిన వ్యాఖ్యలను గంభీర్ తప్పుపట్టారు. గడిచిన అయిదేళ్ల టెస్టు కెరీర్‌లో.. కోహ్లీ కేవలం రెండు సెంచరీలు మాత్రమే చేశాడని ఇటీవల రికీ పాంటింగ్ విమర్శించారు. ఆ విమర్శలకు కోచ్ గంభీర్ ఘాటుగా రిప్లై ఇచ్చారు. ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లడానికి టీమిండియా సిద్ధమైన నేపథ్యంలో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ మాట్లాడారు. కోహ్లీ ఫామ్‌పై రికీ చేసిన వ్యాఖ్యలను రిపోర్టర్లు ప్రశ్నించారు. ఆ సమయంలో గంభీర్ కొంత ఆవేశానికి గురయ్యారు.భారతీయ క్రికెట్‌తో పాంటింగ్‌కు సంబంధం ఏంటని గంభీర్ ఎదురు ప్రశ్న వేశారు. అతను ఆస్ట్రేలియా క్రికెట్ గురించి ఆలోచించాలని, కోహ్లీ గురించి కానీ రోహిత్ గురించి కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆ ఇద్దరూ అసాధారణ ప్లేయర్లు అని గంభీర్ తెలిపారు. భారత క్రికెట్ కోసం వాళ్లు ఎంతో చేశారని, భవిష్యత్తులోనూ ఆ ఇద్దరూ ఉత్తమ ప్రదర్శన ఇవ్వనున్నట్లు గంభీర్ తెలిపారు. నెట్స్‌తో పాటు మ్యాచుల్లోనూ కోహ్లీ, రోహిత్‌లు హార్డ్‌వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ఇద్దరూ చాలా హార్డ్ వర్క్ చేస్తారని, ఆట గురించి వాళ్లలో ఇంకా ప్యాషన్ ఉందని, ఇంకా ఎంతో సాధించాలన్న తపన ఉన్నదని, డ్రెస్సింగ్ రూమ్‌లో వాళ్లు ప్రదర్శించే ఆసక్తి అసాధారణమైందన్నారు. అయిదేళ్లలో ఓ టాపార్డర్ బ్యాటర్ టెస్టుల్లో కేవలం రెండు సెంచరీలు చేస్తే, ఏదో సమస్య ఉన్నట్లే అని పాంటింగ్ వ్యాఖ్యానించాడు.

## రిషభ్ పంత్‌ను టార్గెట్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్




ఐపీఎల్ 2025 మెగా వేలం కోసం చెన్నై సూపర్ కింగ్స్ అన్ని విధాల సిద్ధమవుతోంది. వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే జట్టుకు కావాల్సిన ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసుకున్న సీఎస్‌కే.. వేలంలో ఎవరెవరిని? టార్గెట్ చేయాలి? వారి బ్యాకప్ ప్లేయర్లు ఎవరా? అనే అంశంపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని అనామక ప్లేయర్‌గా రూ. 4 కోట్లకే సీఎస్‌కే రిటైన్ చేసుకుంది. కానీ అతను ఫుల్ టైమ్ వికెట్ కీపర్‌గా రాణించగలడా? అనేదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.మోకాలి నొప్పితో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న ధోనీ.. బ్యాటింగ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే కొనసాగుతాడని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ధోనీ పూర్తి స్థాయి కీపర్‌గా రాణించినా.. తదుపరి సీజన్ ఆడటం సందేహంగా మారింది. ఈ క్రమంలోనే సీఎస్‌కేకు ఓ ప్రొఫెషనల్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అవసరం ఏర్పడింది. వేలంలో స్పెషలిస్ట్ వికెట్ కీపర్‌ను కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్ రిషభ్ పంత్‌ను టార్గెట్ చేసిందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కానీ రిషభ్ పంత్ సీఎస్‌కేకు దక్కపోవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో పంత్ రూ. 25 కోట్ల నుంచి 30 కోట్లకు పైగానే పలికే ఛాన్స్ ఉంది. కానీ అంత డబ్బు చెల్లించే పరిస్థితి చెన్నై సూపర్ కింగ్స్‌కు లేదు. ప్రస్తుతం ఆ జట్టు పర్స్ మనీలో రూ. 55 కోట్లు మాత్రమే ఉన్నాయి. ధోనీతో సహా ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న సీఎస్‌కే రూ. 65 కోట్లు ఖర్చు చేసింది. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజాలను రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకున్న సీఎస్‌కే.. మతీష పతీరణ రూ. 13 కోట్లు, శివమ్ దూబేను రూ. 12 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం కోసం ప్రతీ జట్టు పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచిన విషయం తెలిసిందే. సీఎస్‌కే దగ్గర ఉన్న రూ. 55 కోట్లలో పంత్ కోసం రూ. 25 నుంచి 30 కోట్లు ఖర్చు పెట్టలేదు. అత్యధిక పర్స్ వాల్యూ రూ. 110 కోట్లు కలిగిన పంజాబ్ కింగ్స్ రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉంది. మరో వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కోసం కూడా ఫ్రాంచైజీలు ఎగబడనున్నాయి. అతన్ని ఆర్‌సీబీ కొనుగోలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దాంతో సీఎస్‌కే ముందు ఉన్న ఆప్షన్స్ ఇషాన్ కిషన్, జితేష్ శర్మ మాత్రమే. ఇషాన్ కిషన్ కూడా భారీ ధర పలక వచ్చు. రూ. 15 కోట్ల లోపు లభిస్తే అతన్ని సీఎస్‌కే కొనుగోలు చేసే అవకాశం ఉంది. లేదంటే చెన్నైకి జితేష్ శర్మ దిక్కవుతాడు.